క్లుప్తంగా

సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నాగిరెడ్డి


నాగిరెడ్డి

రొంపిచెర్ల: మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా జాండ్లవారిపల్లె సర్పంచ్ దేవులపల్లె నాగిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా టి.జీవలత, ప్రధాన కార్యదర్శిగా కె.సుధారాణి, సహాయ కార్యదర్శిగా హేమలత, కోశాధికారిగా అన్వర్‌బాషా, కార్యవర్గ సభ్యులుగా అరుణమ్మ, ప్రసాద్‌నాయుడు, ఇబ్రహీంఖాన్, వెంకటరమణ,సుష్మాను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి స్థలాన్ని ఆక్రమించారని ఫిర్యాదు


ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన అక్కాచెల్లెళ్లు

పలమనేరు: తమ ఇంటి స్థలాన్ని గ్రామానికి చెందిన కవిత కుటుంబీకులు ఆక్రమించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండలంలోని సాకేవూరుకు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు జయలలిత, రాధ, దుర్గ సోమవారం స్పందనలో స్థానిక ఆర్డీఓ శివయ్యకు ఫిర్యాదు చేశారు. తమ అవ్వ ధనలక్ష్మి వీలునామాతో గ్రామ సర్వే నంబర్ 1163లో పొందిన 8 సెంట్ల ఇంటి స్థలంలో 2 సెంట్లను ఆక్రమించుకుని వారు ఇంటి పునాదులు వేస్తున్నారని, దీనిపై విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

'వర్గీకరణ' కోసం ఎంఆర్‌పీఎస్ ర్యాలీ


ర్యాలీ చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

పుంగనూరు: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరసింహులు ఆధ్వర్యంలో సోమవారం పుంగనూరులో మహా పాదయాత్ర పేరిట ర్యాలీ చేశారు. ఆయన మాట్లాడుతూ, షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 29 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని, మాదిగల ఉప కులాలకు న్యాయం జరగాలంటే ఏబీసీడీ వర్గీకరణ అవసరమన్నారు. కేంద్రంతో తాడోపేడో తెల్చుకునేందుకే అలంపూ ర్ నుంచి హైదరాబాద్‌కు మహాపాదయాత్ర చేస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలన్నా రు. ఎంఆర్‌పీఎస్ నాయకులు వెంకట్రమణ, నాగభూషణం, హరిబాబు, గోవిందు, ఆంజప్ప, రామనాథం, ప్రభాకర్, నారాయణ పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

- ఎమ్మెల్యే వెంకటేగౌడ
- కోగిలేరులో సచివాలయం, ఆర్బీకే, అభివృద్ధి పనులు ప్రారంభం


నాడు-నేడు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మండలంలోని కోగిలేరులో రూ.25 లక్షలతో సచివాలయం రూ.21.80 లక్షలతో ఆర్బీకేతో పాటు నాడు-నేడు కింద రూ.22.36 లక్షలతో ఎంపీయూపీ పాఠశాలలో పూర్తయిన నిర్మాణాలను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. టీడీపీ హయాంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పింఛన్లు కోసం జన్మభూమి కమిటీలు, దళారులను ఆశ్రయించి పథకాలు పొందాల్సి వచ్చేదని, వీటికి చెక్ పెడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన సచివాలయాలు ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నాయన్నారు.

వ్యవసాయ సేవలకు కేంద్రాలు ఆర్బీకేలు

రైతుల సంక్షేమానికి అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా ఈ కేంద్రాల నిర్వహణకు శాశ్వత భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి, వ్యవసాయ సహాయకులను నియమించి సాగులో సలహాలు-సూచనలు అందిస్తోందన్నారు. నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మార్చి, కార్పొరేట్ స్కూళ్లకంటే మిన్నగా తీర్చిదిద్దిందన్నారు. ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, ఆంజమ్మ, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఎంఈఓ తులసీరాం, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సర్పంచ్ రమేష్ బాబు, ఎంపీటీసీ పరంధామ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శంకరప్ప, ఏఎంసీ డైరెక్టర్లు సురేష్, ఎర్రబల్లి శ్రీనివాసులు, పార్టీ నాయకులు శివశంకర్ రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, రాజారెడ్డి, గుర్నాధరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు పెరటికోళ్లు పంపిణీ


పెరటికోళ్లకు పంపిణీ చేస్తున్న ఎంపీపీ భాస్కర్ రెడ్డి, జయరామిరెడ్డి

పుంగనూరు: మండలంలోని 75 మహిళా సంఘాలకు పెరటికోళ్లను సోమవారం సాయంత్రం ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి పంపిణీ చేశారు. రూ.3 వేల విలువ చేసే 11 కోడిపిల్లల చొప్పున ఒకొక్క మహిళా సంఘానికి అందజేసి ఎంపీపీ మాట్లాడారు. మహిళలు ఇంటి వద్దనే కోళ్ల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మండలంలో అవసరమైన వారికి కోడిపిల్లలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రవి, ఆర్టీసి మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, సీసీలు గంగాధర్, నాగరత్న, శారద, సంఘమిత్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన


రోడ్డు పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: మండలంలోని జవ్వనపల్లె పంచాయతీ ఎగువపల్లెలో జెడ్పీ నిధులతో వేస్తున్న సీసీ రోడ్లను సోమవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పరిశీలించారు. కాంట్రాక్టర్లతో మాట్లాడారు. అనంతరం పట్టణంలోని దుర్గామాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మంత్రి పర్యటన విజయవంతం చేద్దాం



సదుం: సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి, పులిచెర్ల : మాట్లాడుతున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి

సదుం: మండల కేంద్రంలో అధునాతన హంగులతో నిర్మించిన యాభై పడకల ఆసుపత్రి భవనాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 18న ప్రారంభిస్తారని, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం మంత్రి కోట్లాది రూపాయల విలువ స్థలాన్ని విరాళంగా అందజేశారని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ చంద్రశేఖర్, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. పులిచెర్లలో నూతనంగా నిర్మించిన మండల కాంప్లెక్స్, బాలికల గురుకుల పాఠశాల తాత్కాలిక భవనాలను 18న వీరు ప్రారంభిస్తారని తెలిపారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాదమునిరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, నాగరాజ ప్రసాద్, రాశిప్రసాద్, పోకల చంద్ర, ప్రభాకర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతను చాటుదాం


సమావేశంలో మండల వికలాంగులు

వి.కోట: ఐక్యతను చాటి హక్కుల కోసం పోరాడాలని మండల వికలాంగుల సభ్యులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద మండల వికలాంగుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికలాంగులకు తమవంతు సహకారం అందిస్తామని స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లోకేష్ వారికి సంఘీభావం తెలిపారు.

పట్టా భూములుగా డీకేటీ భూములు


మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తం రెడ్డి

-మండల సమావేశంలో ఎంపీపీ

రొంపిచెర్ల: 20 ఏళ్ల క్రితం ఇచ్చిన డీకేటీ భూములను ఒరిజినల్ పట్టా భూములుగా రైతులు మార్చుకోవాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించి ఎంపీపీ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం వలన మండలంలో 80 శాతం రైతులు డీకేటీ భూములు ఒరిజినల్ భూములుగా మారనున్నాయని, రైతులు అవసరార్థం ఇక మీదట డీకేటీ భూములను కూడా అమ్ముకునే అవకాశం కల్పించారన్నారు. రైతులు దీనిని దృష్టిలో ఉంచుకుని భూ రికార్డులను వీఆర్వోలకు అందజేయాలన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి మాట్లాడుతూ, సహకార బ్యాంకులో 9 శాతం వడ్డీపై స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తామన్నారు. అయితే స్వయం సహాయక సంఘాలకు ఐకేపీ అధికారులు ఇతర బ్యాంకులలో 11 శాతం వడ్డీకి రుణాలను తీసిస్తున్నారని, దీని వలన 2 శాతం వడ్డీ అదనంగా సభ్యులు మీద పడుతోందని, దీనిని అధికారులు గమనించి స్వయం సహాయక సంఘాల బ్యాంకు ఖాతాలను సహకారం బ్యాంక్‌లో ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అభయ హస్తం పెన్షన్లు పొందుతున్న మహిళలకు రూ.3000 పెన్షన్లుగా మార్పు చేస్తున్నామని, దీనివలన మండలంలో 119 మంది మహిళలకు లబ్ధి కలుగుతుందని ఏపీఎం బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో ఇప్పటివరకు 2,728 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశామని, అలాగే 550 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు చేసి కళ్లద్దాలను పంపిణీ చేసినట్లు జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి తెలిపారు. మరో 78 మంది రోగులను మెరుగైన చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేసినట్లు చెప్పారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు నూలు రెడ్డెప్ప, విజయశేఖర్, ఎంపీటీసీలు సిరాజున్నీసా, రహీమాబీ, లక్ష్మి, రమణమ్మ, సర్పంచులు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, అన్సర్‌బాషా, ప్రసాద్‌నాయుడు సుధారాణి, రమణయ్య, జీవలత, డీటీ వెంకటరమణారెడ్డి, వ్యవసాయాధికారిణి సుధారాణి, సీహెచ్‌సీ డాక్టర్ రిజ్వాన్, ఉద్యానవన శాఖాధికారి సంతోష్‌కుమారి, ఏఈలు రాంప్రసాద్‌రెడ్డి, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.4.14 కోట్లతో అభివృద్ధి పనులు

- మున్సిపల్ సమావేశంలో ఆమోదం
- పట్టణాభివృద్ధి పెద్దపీట: మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పవిత్ర

పలమనేరు: పట్టణంలో రూ.4.14 కోట్ల అభివృద్ధి పనులను మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించింది. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ పవిత్ర అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు రూ.3.62 కోట్లతో పట్టణంలోని పలు వార్డుల్లో డ్రైన్లు, సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఎంపీ నిధులు రూ.52 లక్షలతో పట్టణంలో నిర్మించే పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇవిగాక మున్సిపల్ సాధారణ నిధుల నుంచి పట్టణంలో అభివృద్ధి పనులు, మున్సిపాలిటీలో క్యాజువల్‌గా పనిచేస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం, పట్టణంలో కుక్కలకు వాక్సినేషన్ పనులకు కౌన్సిల్ పచ్చజెండా ఊపింది. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధే లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తోందన్నారు. పట్టణంలో ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడకు కౌన్సిల్ కృతజ్ఞతలు తెలిపింది. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్బా కమాల్, కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మృతదేహమే మొదటి గురువు

- వైద్య విద్యార్థులకు ప్రిన్సిపల్ గురూపదేశం


వైద్య విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అనాటమి ప్రొఫెసర్ సుజాత

గుడుపల్లె: వైద్య విద్యార్థులు మృతదేహాన్ని మొదటి గురువుగా భావించి, మానవ శరీర వ్యవస్థ పనితీరుపై అవగాహన పెంచుకోవాలని పీఈఎస్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ హెచ్‌ఆర్ క్రిష్ణరావు అన్నారు. సోమవారం పీఈఎస్ మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ వైద్య విద్యార్థులకు కళాశాల ఆడిటోరియంలో తెల్ల కోటు ధారణ కార్యక్రమం నిర్వహించి ఆయన గురూపదేశం చేశారు. వృత్తి ధర్మాన్ని పాటించి సేవా దృక్పథంతో రోగులకు సేవలు అందించాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, వైస్ ప్రిన్సిపల్ ర్యాలీ సుబ్బారావు, అనాటమీ ప్రొఫెసర్ సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



వి.కోట: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్, బైరెడ్డిపల్లె: పెద్దచల్లారగుంటలో..



పెద్దపంజాణి: రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు, గంగవరం: జీడిమాకులపల్లెలో..



పుంగనూరు: ఏతూరులో రోగులను పరీక్షిస్తున్న సల్మా, మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది


చౌడేపల్లె: కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

వి.కోట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని దొడ్డిపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఓగు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ నాయక్ రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరాన్ని జెడ్పీ చైర్మన్ పరిశీలించి మాట్లాడారు. శిబిరాలో వైద్యపరీక్షలు చేయడమే కాకుండా అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన చికిత్స చేస్తున్నట్టు చెప్పారు. శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చెసిన వివిధ స్టాళ్లను ఆయన పరిశీలించారు.ఎంపీడీఓ రఫీ, ఎంపీటీసీ మంజునాథ్ పాల్గొన్నారు.

పెద్దచల్లారగుంటలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని పెద్దచల్లారగుంటలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 162 మందికి రక్త పరీక్షలు, 64 మందికి కంటి పరీక్షలు చేశారు. మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. వైద్యాధికారులు సలీమ్, శాలిని, అపర్ణ, అరుణ్‌కుమార్, తహసీల్దార్ కుమారస్వామి, సర్పంచ్ నారాయణరెడ్డి, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

తుర్లపల్లెలో 196 మందికి..

పెద్దపంజాణి: మండలంలోని తుర్లపల్లె సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 196 మందికి వైద్యాధికారులు కావ్య, అనూహ్య, మౌనిక, మురళి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఒకరిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల మురళి, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఎంఈఓ గోపాల్ రెడ్డి, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, ఎంఆర్సీ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీడిమాకులపల్లెలో 312 మందికి..

గంగవరం: జీడిమాకులపల్లెలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 312 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 53మందిని కళ్లద్దాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మల్లికార్జున్‌రెడ్డి, నారాయణస్వామి, తహసీల్దార్ అమర్నాథ్, సర్పంచ్ శ్యామల, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పుంగనూరు నియోజవర్గం

జగనన్న సురక్ష పేదలకు రక్ష

పుంగనూరు: పేద ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు మంచి స్పందన లభిస్తోందని మెడికలాఫీసర్ డాక్టర్ సల్మా తెలిపారు. సోమవారం మండలంలోని ఏతూరులో వైద్యులు దినేష్‌ప్రియ, సాయికిషోర్, సృజన, తేజశ్వని, కిరణ్మయి, వైద్య సిబ్బంది మొత్తం 254 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో మధుమేహం, రక్తపోటు 32మందికి ఉన్నట్టు, అలాగే చిన్నపిల్లలు 14 మంది దృష్టి లోపాలతో బాధపడుతున్నట్టు గుర్తించారు. మందులు పంపిణీ చేశారు. మరికొందరిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. శిబిరంలో ఎంపీడీఓ నారాయణ, సర్పంచ్ జయప్రద, ఎంపీటీసీ శివ తదితరులు పాల్గొన్నారు.

356 మందికి వైద్య పరీక్షలు

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 356 మందికి వైద్య పరీక్షలు చేశారు. అలాగే కంటి వైద్య పరీక్షలు చేసి కళ్లద్దాలు, రోగులకు మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్‌శాఖ ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాళ్లను ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ వరుణ్‌భరత్, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, ఎంపీటీసీ శ్రీరాములు, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్, ఉపసర్పంచ్ అల్తాఫ్, ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్, పంచాయతీ ఈఓ సుధాకర్ రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇరికిపెంటలో 311మందికి..


సోమల: ఇరికిపెంట సచివాలయ పరిధిలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు శివప్రతాప్, బాలాజి, సోమేశ్వరరెడ్డి, రూపాంజలి తమ సిబ్బందితో కలిసి 311మందికి వైద్య పరీక్షలు చేశారు. 20 మందిని ఆరోగ్య శ్రీ కింద రెఫర్ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఈశ్వరయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్ ప్రారంభించారు. సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ రెడ్డెప్ప, ఎంపీటీసీ సభ్యుడు వేముల హరినాథ, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్‌బాషా, బెంగళూరు సాంబయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ షేక్ బాషా, ఎంపీడీఓ నాగరాజ, పంచాయతీ కార్యదర్శి మేనక తదితరులు పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గం

అనికెరలో 262 మందికి..

శాంతిపురం: అనికెరలో నిర్వహించిన శిబిరంలో మొత్తం 262 మంది వైద్యసేవలు పొందారు. వీరిలో 148మంది మహిళలు ఉన్నారు. ప్రభుత్వ వైద్యులతో పాటు కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి చెందిన వైద్య నిపుణులు రోగులను పరీక్షించారు. మందుల కిట్‌లను అందజేశారు. డాక్టర్లు వంశీకృష్ణ, ప్రసాద్, సంతోష్, ఉషారాణి, రూపాంజలి, సర్పంచులు గోపాల్, శంకర్, నాయకులు రామకృష్ణారెడ్డి, లోకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దబదినవాడలో 246 మందికి..



శాంతిపురం: మందుల కిట్లను ఇస్తున్న అధికారులు, నాయకులు, గుడుపల్లె: పెద్దబదినవాడలో..

గుడుపల్లె: పెద్దబదినవాడలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు యశ్వంత్‌రెడ్డి, డిల్‌ఫిన్, భవ్యతేజశ్రీ తదితరులు 246 మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. మరికొందరి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సర్పంచ్ రవి, ఎంపీటీసీ వినాయక, ఎంపీడీఓ తాజ్‌మ న్సూర్, తహసీల్దార్ గుర్రప్ప, ఈఓపీఆర్‌డి శంకర్, పార్టీ మండల కన్వీనర్ రామక్రిష్ణ, నాయకులు గోపి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాతా.. నమోస్తుతే..!





పలమనేరు: దుర్గాదేవి విగ్రహం, బైరెడ్డిపల్లె: ఎస్సీకాలనీలో.., పుంగనూరులో..




పుంగనూరు: విరూపాక్షి మారెమ్మ, శాంతిపురం: సోగడబళ్లలో.., గంగవరం: మేలుమాయిక్రాస్‌లో..

పలమనేరు: పట్టణ సమీపంలో టెర్రకోట కాలనీలోని వినాయకుని ఆలయం వద్ద సోమవారం అమ్మవారు దుర్గామాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాలనీ హస్తకళాకారులు మట్టితో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో టెర్రకోట సంఘ నాయకులు రామక్రిష్ణ, మోహన్, వెంటకేష్ తదితరులు పాల్గొన్నారు.

మలాలమ్మ ఆలయంలో..

గంగవరం: మండలంలో మేలుమాయి క్రాస్‌లోని శ్రీ మలాలమ్మ (చాముండేశ్వరి దేవి)ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. మొదటి రోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకరణలో భక్తులను కటాక్షించారు. జెడ్పీటీసీ పార్వతి, చంద్రప్ప దంపతులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

గాయత్రిదేవిగా దుర్గమ్మ

పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేట దొరచెరువు కట్టపై ఉన్న దుర్గమ్మ సోమవారం శ్రీగాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం పలురకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అరగొండ భారతి, జగదీష్ బ్రదర్స్, సావితమ్మ సన్స్, ఝూన్సీ, సుధాకర్ నాయుడు తదితరులు ఉభయదారులుగా వ్యవహరించారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

బైరెడ్డిపల్లె: స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ఎస్సీకాలనీలోని శ్రీ సల్లాపురెమ్మ ఆలయం, బాట గంగమ్మ ఆలయంలో అమ్మవారు బాలత్రిపురసుందరి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

గాయత్రీదేవిగా ఎల్లమాంబ

శాంతిపురం: సోగడబళ్లలోని శ్రీ ప్రసన్న ఎల్లమాంబ సోమవారం గాయత్రీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారికి అభిషేకం అనంతరం కుంకుమతో ప్రత్యేక అలంకరణ చేశారు.

పుంగనూరులో..

పుంగనూరు: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీభోగనంజుండేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవిని విభూదితో, విరూపాక్షి మారెమ్మ ఆలయంలో అమ్మవారిని జీడిపప్పుతో, శ్రీచాముండేశ్వరి ఆలయం, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అలాగే కుమ్మరగుంటలో నూతనం బురడగుంట గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.